గిరిజనాభివృద్ధే వైసీపీ ధ్యేయం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - డుంబ్రిగూడ: గిరిజన అభివృద్ధిని కాంక్షిస్తూ వైసీపీ ప్రభుత్వం పని చేస్తుందని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ చెప్పారు. మండలంలోని రంగెలిసింగ్ పంచాయతీలోని గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. అర్హులైన గిరిజనులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందే విధంగా సచివాలయం సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాకా ఈశ్వరి, జెడ్పీటీసీ జానకమ్మ, వైస్ ఎంపీపీ ఆనందరావు, వైసీపీ మండల అధ్యక్షుడు మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షుడు జగ్గు నాయుడు, అల్లూరి జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు మురళి, వైసీపీ మండల మాజీ అధ్యక్షుడు గోపాల్ శెట్టి, నాయకులు శ్రీరాములు, కృష్ణారావు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

వెయ్యి కుటుంబాలకు రక్షిత తాగునీరు

విశాలాంధ్ర - గాజువాక సిటీ: చేసేది ఉద్యోగం, వ్యాపారమైనా మంచి మనస్సుతో పదిమంది బాగు కోరే వ్యక్తులే ఈ సమాజానికి అవసరం అని ప్రముఖ రచయిత, దర్శకులు, నటుడు తనికెళ్ల భరణి అభిప్రాయపడ్డారు. 'బిల్డ్ యువర్ ఫ్యూచర్ విత్ టీం ఎస్‌బీటీ గ్లోబల్' పేరిట హైదరాబాద్‌లోని ఘట్‌కేసర్, బాలవికాస్‌లో నిర్వహించిన రెండు రోజుల సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. కంగేన్ సంస్థ వాటర్ ప్యూరిఫైర్ విక్రయాల్లో ప్రతిభ కనబర్చిన ఆరుగుర్ని అభినందించి సత్కరించారు. అదే విధంగా 1000 కుటుంబాలకు ఆరోగ్యకరమైన తాగునీరందిచేలా డివైజెస్ సరఫరా చేసిన కొప్పిశెట్టి మురళీకృష్ణను సత్కరించారు.

ఆసుపత్రిలో సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - వి. మాడుగుల: మాడుగుల హెడ్ క్వార్టర్‌లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని మాడుగుల మండల జనసేన నాయకులతో సహా రాయపురెడ్డి కృష్ణ సందర్శించారు. గత కొన్ని రోజులుగా పెరుగుతున్న విష జ్వరాలు, టైఫాయిడ్ కేసులు కోసం ఏ విధంగా నివారణ చర్యలు చేపట్టారన్నది అక్కడ ఉన్న డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం హాస్పిటల్‌లో ఉన్న రోగులకు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాడుగుల మండల జనసేన నాయకులు గట్టా రామారావు, కోన శ్రీను, తాటికొండ రామకృష్ణ, అంజి ఈశ్వరరావు, శివాజీ, కొండలరావు, జన సైనికులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల జగనన్న లక్ష్యం

విశాలాంధ్ర - పరవాడ: పేదల సొంతింటి కల సాకారమే లక్ష్యంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎంపీ భీశెట్టి సత్యవతి అన్నారు. వెన్నెలపాలెంలో జగనన్న కాలనీ ప్రారంభోత్సవంలో కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్, జిల్లా పరిషత్ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణీలతో కలిసి పాల్గొన్నారు. ఇల్లులేని ప్రతి పేదవానికి గూడు కల్పించడానికి సీఎం ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. గతమెన్నడూ లేని విధంగా విశాలమైన రోడ్లు, పార్కులతో కూడిన అత్యంత అధునాతన టెక్నాలజీతో లబ్ధిదారుకు ఇల్లు కట్టించి ఇవ్వడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పైల సన్యాసిరాజు, ఎంపీపీ పైల వెంకటపద్మలక్ష్మి, హౌసింగ్, పంచాయతీరాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - పరవాడ: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ తెలిపారు. వాడచీపురుపల్లి పంచాయతీలోని పంది వానిపాలెం, గొరుసువానిపాలెం గ్రామాల్లో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లలో జరిగిన అభివృద్ధిని వివరించారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మి, వైస్ ఎంపీపీ బూస అప్పలరాజు, మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు, పిఎసిఎస్ చైర్మన్ బురదరాజు, ఎంపీటీసీ గద్దం పుష్ప చంద్రరావు, సచివాలయం కన్వీనర్ బొంది అచ్చిబాబు, ఎంపీడీవో వి హేమసుందరావు, హౌసింగ్ ఏఈ రెడ్డి, పీఆర్ ఏఈ గండి రామారావు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ షణ్ముఖ, నాయకులు బందారు కృష్ణబాబు, కూండ్రపు తాతాజీ, కూండ్రపు సోమునాయుడు, కూండ్రపు నర్సింగరావు, దలాయి రాము, కన్నూరు నేస్తాలు తదితరులు పాల్గొన్నారు.

ఏయూను సందర్శించిన ఆచార్య బాబ్జి

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని డాక్టర్ వై.ఎస్.ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య డాక్టర్ కె.బాబ్జి సందర్శించారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డితో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఏయూలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వీసీ ప్రసాద రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా ఏయూ తరపున డాక్టర్ బాబ్జీని ఏయూ వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. అనంతరం ఆంధ్రవిశ్వ విద్యాలయం రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టిన ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్‌ని ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో కలిసి అభినందించారు.

పేదల సొంతింటి కల నెరవేరింది

విశాలాంధ్ర - ఆనందపురం: పేదల సొంతింటి కల నెరవేరిందని భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. జగనన్న కాలనీ స్వగృహ ప్రవేశ కార్యక్రమంకు విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ విశ్వనాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లొడగలవానిపాలెంలో సొంతిల్లు లేని 102 మంది పేద కుటుంబాలకు ప్రభుత్వం నిర్మించిన జగనన్న ఇళ్లను ప్రారంభించారు. రాష్ట్రం మొత్తం మీద 5 లక్షల గృహాల ప్రవేశంకి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఏకంగా ఊళ్ళకు ఊళ్ళే నిర్మాణం చేపట్టిన దేశంలో ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు, జిల్లా జాయింట్ కలెక్టర్ విశ్వనాథ్, తహశీల్దార్ లోకవరపు రామారావు, ఎంపీడీవో అడప లవరాజు, హౌసింగ్ పీడీ పి.శ్రీనివాసరావు, డివిజన్ అధిపతి (భీమిలి డివిజన్) జి.సత్యనారాయణ, కార్య నిర్వాహక అధికారి వి.విజయలక్ష్మి, సహాయక ఇంజనీర్ సిహెచ్ శ్యాంసుందర్, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, వర్మ, పి.శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన అధికారి జి.సత్యనారాయణ, డేటా ఎంట్రీ ఆపరేటర్ రమ్య తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షను వినియోగించుకోండి

విశాలాంధ్ర - కె.కోటపాడు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలకు మందులు కొరత లేదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హేమంత్ అన్నారు. గురువారం మండలంలోని ఆర్‌వై అగ్రహారంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని పరిశీలించారు. ప్రతి ఒక్కరికి ఏడు రకాల టెస్టులు నిర్వహించి కిడ్నీ, క్యాన్సర్, సుగర్, టిబి తదితర దీర్ఘకాలిక రోగాలకు అవసరమయ్యే ఖరీదైన మందులను ప్రతి సురక్ష శిబిరంలో ఉంచుతు న్నామన్నారు. వైద్యులు డాక్టర్ శైలజ సురేష్ కుమార్, డాక్టర్ హరినాథ్, డాక్టర్ తేజస్విని, డాక్టర్ బివిబి సుబ్రహ్మణ్యం రోగులకు వైద్య సేవలు అందించారు.

పాయకరావుపేట: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టినట్లు ఎమ్మెల్యే గొల్ల బాబూరావు తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సుమారు 500 మందికి పైగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఎమ్మెల్యే గొల్ల బాబూరావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ లంక సూర్యనారాయణ, ఇసరపు తాతారావు, గారా ప్రసాద్, జగతా శ్రీను, పడాల సోమన్న దొర, అశోక చక్రవర్తి, ధనిశెట్టి మహేష్, పెంకె గోవిందు, ఎంపీడీవో సాంబశివరావు, ఈవోపీఆర్డి చంద్రశేఖర్, వైద్య అధికారులు, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బాబుతో మేము సైతం

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: ప్రజలను మభ్యపెట్టి అధికారం చేజిక్కించుకొని అభివృద్ధి అన్న విషయాన్ని తన డిక్షనరీ నుంచి తొలగించిన ఘనత మన సైకో ముఖ్యమంత్రికే చెందుతుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం జగన్ అన్నారు. గురువారం సాయంత్రం పార్టీ కార్యా లయంలో కొవ్వొత్తులు, సెల్ లైట్లతో వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సైకో ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకుల్ని కక్ష సాధింపుతో అరెస్టులు చేయించి పైశాచిక ఆనందం పొందు తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు రాజన్ రాజ్, విజయ రామరాజు, సెక్రటరీ సత్తిబాబు, కల్లేపల్లి శ్రీనివాస్ వర్మ, డివి. అప్పారావు, వర్రే రాంబాబు, పి.దానయ్య, బి.ప్రకాష్, డి.రాజేంద్ర, దాలయ్య, జోసెఫ్, జి.రాంబాబు, జి.అప్పారావు, జీవీ.రమణ, పివిఎస్ మూర్తి, పి.శ్రీకృష్ణ, శాంతారావు, బి.సన్యాసి, డివి.సూరిబాబు, బొండా పైడ్రాజు, ఎస్.సూరిబాబు, ఆటో సూరిబాబు, ఏటీఎస్.మూర్తి, కె.నాగేశ్వరరావు, కె.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మండలంలో రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు పర్యటన

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలంలో రేవిడి గ్రామంలోని సివిల్ సప్లై వ్యాన్‌ని, రెడ్డిపల్లిలోని సివిల్ సప్లై దుకాణాన్ని, రౌతులపాలెం రెడ్డి పల్లి అంగన్వాడీ కేంద్రాలను, ప్రాథమిక పాఠశాలలను, పద్మనాభం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి.కాంతారావు పరిశీలించారు. మధ్యాహ్నం భోజనం నాణ్యత ప్రమాణాలు పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రెడ్డిపల్లి చౌక దుకాణం వద్ద స్టాక్ బోర్డు లేకపోవడం వల్ల షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డి.ఎస్.ఒకి ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై ఆఫీసర్ సూర్యప్రకాష్, ఎండిఎం జిల్లా కోఆర్డినేటర్ శాస్త్రి, ఐసీడీఎస్ అధికారులు, లీగల్ మెట్రాలజీ అధికారులు, పద్మనాభం ఎంఈఓ అధికారులు బాబూలాల్, రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన డీఈఓ

విశాలాంధ్ర - గాజువాక సిటీ: జిల్లా విద్యా శాఖాధికారిణి యల్.చంద్రకళ యారాడ గవర్నమెంట్ ప్రైమరీ, ఉన్నత పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల పనితీరును తనిఖీ చేశారు. బడి మానేసి బయట ఉన్న విద్యార్థులను మరలా పాఠశాలలో ఉపాధ్యాయుల సాయంతో చేర్పించారు. విద్యార్థులతో ముచ్చటించి వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూ డాలని ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉపాధ్యా యులకు సూచించారు. అదే విధంగా గాజువాక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో సమా వేశం నిర్వహించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంఈఓ 1,2లు సునీత, విశ్వనాధం, సర్వశిక్షా అభియాన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తే చర్యలు

విశాలాంధ్ర - నక్కపల్లి: మండలంలో అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ప్రభుత్వం నిర్ణయించిన సెలవుదినాల్లో తరగతులను నిర్వహించరాదని స్థానిక మండల విద్యాశాఖాధికారి కె.నరేష్ గురువారం సాయంత్రం తెలియజేశారు. నెలలో రెండవ శనివారం, పండుగ రోజులలో తరగతులను నిర్వహించరాదని బాలల హక్కుల కమీషన్ నుండి ఆదేశాలు వెలువడ్డాయని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలా తరగతులను నిర్వహించడం బాలల హక్కుల ఉల్లంఘనల క్రింద పరిగణిస్తారన్నారు. ఎవరైనా ప్రైవేటు పాఠశాలలలో సైతం నిబంధనలను ఉల్లంఘించినట్లు అధికారుల దృష్టికి వచ్చినట్లయితే ఆ పాఠశాల గుర్తింపు రద్దవుతుందని ఆయన అన్నారు.

పెంచిన విద్యుత్ ఛార్జీలను రద్దు చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి పైడిరాజు

విశాలాంధ్ర - విశాఖ: విద్యుత్ బిల్లులు చూడగానే ప్రజలకు షాక్ కొడుతోందని, పెరిగిన బిల్లులతో జనం గగ్గోలు పెడుతున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు అన్నారు. గురువారం సాయంత్రం మధురవాడ జంక్షన్, భగవాన్ దాస్ కాలనీ ఏరియాలలో ఇంటింటికీ కరపత్రాలు పంచుతూ సీపీఐ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. విద్యుత్ వాడకం పెరగకపోయినా ప్రభుత్వం ఒకేసారి సర్దుబాటు ఛార్జీల పేరుతో మూడు పోట్లు పొడిచిందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై ప్రజలకు కరెంట్ షాక్ ఇస్తున్నాయని అన్నారు. గత సంవత్సరం కరెంటు ఛార్జీలు పెంచి రూ.1400 కోట్ల భారం మోపిందని, స్లాబులు మార్చేశారని అన్నారు. గత పదేళ్ల నుంచి వాడిన కరెంటుకు అప్పుడే బిల్లులు కట్టినప్పటికీ, మళ్లీ సర్దుబాటు ఛార్జీల పేరుతో జనం నెత్తిన తాజాగా రూ.6 వేల కోట్ల భారం వేశారని అన్నారు. విద్యుత్ రంగాన్ని అదానీ తదితర బడా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు చూస్తున్నారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్తును క్రమంగా నీరుగారు స్తున్నారని అన్నారు. చిరు వ్యాపారులకు విపరీతంగా రేట్లు పెంచారని చెప్పారు. మున్సిపాలిటీలు వాడే కరెంటు బిల్లులు పరోక్షంగా జనం నెత్తినే పడతా యన్నారు. వ్యాపార సంస్థలు, పరిశ్రమలపై భారం పెరిగి.. అంతిమంగా ప్రజలపైనే భారం పడుతుందని అన్నారు. మళ్లీ ఇప్పుడు ప్రతి ఇంటికీ, షాపునకూ స్మార్ట్ మీటర్లు పెట్టబోతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఏరియా కార్యదర్శి వి.సత్యనారాయణ, ఎండి బేగం, చిరంజీవి, డి.కైలాష్, ఎన్.త్రినాథ్, నారాయణ రావు, పలువురు ముఠా కార్మికులు పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ ఛార్జీలను రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు పెట్టే ప్రతిపాదనను విరమించాలని సీపీఐ తూర్పు నియోజకవర్గ కార్యదర్శి ఎస్కే రెహమాన్ డిమాండ్ చేశారు. ఆరిలోవ పార్వతినగర్, సూర్యతేజ నగర్‌లో గురువారం ఇంటింటికీ కర పత్రాలు పంపిణీ చేశారు. అధి కారంలోకి వచ్చిన తర్వాత కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం చెబుతున్న దానికి తలొగ్గి 2020 విద్యుత్ సంస్కరణలను తీసుకువచ్చి వినియోగదారులపై స్మార్ట్ మీటర్లు, ట్రూ అప్, సర్దుబాటు ఛార్జీల పేరుతో నెలవారీ విద్యుత్ ఛార్జీలు పెంచుతూ ప్రజలపై మోయలేని భారాలు మోపుతు న్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యురాలు ఎ.దేవుడమ్మ, ఆరిలోవ ఏరియా కార్యదర్శి కె.లక్ష్మణరావు, ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.కాసుబాబు, ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షులు బి.చిరంజీవి, పి.శ్రీ నివాస రావు, బి.పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి: వైసీపీ ఎన్నికల హామీ ప్రకారం పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. విద్యుత్ ధరల పెంపుపై సీపీఐ చేపట్టిన ప్రచార ఆందోళన రెండవ రోజు వేపగుంట ముత్యమాంబ కాలనీలో జరిగింది. సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి వై.రాంబాబు, పెందుర్తి శాఖ కార్యదర్శి ఎన్.అసిరి నాయుడు, శాఖ సభ్యులు ఎ.శ్రీనివాస్, కె.రామారావు, మిన్నరావు, పరశురామ్, తిరుపతిరావు తదితరులతో కలిసి ఆయన ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. భవిష్యత్తులో విద్యుత్ రంగం పూర్తిగా కార్పొరేట్ల కబంధహస్తాల్లోకి వెళ్లిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చార్జీలు మరింత భారం కానున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

మల్కాపురం: పెంచిన విద్యుత్ చార్జీలు రద్దు చేయాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కాండ్రేగుల సత్యాంజనేయ, గుడాల రాంబాబు, సీనియర్ కామ్రేడ్ నూనెల సూరిబాబు, గండి అప్పారావు, డి.గోపాలరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి అమర్నాథ్ చొరవతో పూర్తయిన కళ్యాణమండపం

విశాలాంధ్ర - కశింకోట: మండలం తాళ్లపాలెం గ్రామంలో రెండు దశాబ్దాల కాలంగా పూర్తికాని కళ్యాణమండపం మంత్రి అమర్నాథ్ చొరవతో పూర్తయింది. 2004వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో కళ్యాణ మండపం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనివార్య కారణాలతో పనులు ముందుకు సాగలేదు. దీనిపై మంత్రి గుడివాడ అమర్నాథ్ చొరవ తీసుకుని దృష్టి సారించారు. వెనువెంటనే ఆయన అరబిందో ఫార్మా కంపెనీ యాజమాన్యాన్ని సంప్రదించి సిఎస్ఆర్ నిధులను ఈ కళ్యాణ మండప నిర్మాణం పూర్తి చేయ డానికి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. 50 లక్షల రూపాయలు మంజూరు చేసి ఆధునిక కళ్యాణ మండ పాన్ని నిర్మించి ఇచ్చింది. ఈ కళ్యాణ మండపానికి మాజీ మంత్రి గుడివాడ గురునాధరావు బహుళ ప్రయోజన సామాజిక భవనంగా నామకరణం చేశారు. దీనిని గురువారం మంత్రి ప్రారంభించారు. అరబిందో ఫార్మా యాజమాన్యం ఈ నియోజకవర్గ ప్రజలపై చూపిస్తున్న అభిమానానికి మంత్రి అమర్నాథ్ కృతజ్ఞతలు తెలి యజేశారు. కార్యక్రమంలో అరబిందో ఫార్మా సంస్థ ప్రతినిధి గోపాలకృష్ణారెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఇన్ ల్యాండ్ వాటర్ వైస్ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు, తాళ్లపాలెం ఎంపీటీసీ లగిశెట్టి భవాని గణేష్, మండల పరిషత్ కో ఆప్షన్ అద్దంకి సతీష్, చిన్ని రాజీవ్, చిన్ని వల్లభ నారాయణరావు, వైస్ ఎంపీపీ నమ్మి మీనా, పెంటకోట జ్యోతి పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శి జగన్నాథ్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర - భీమిలి: తాటితూరు గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించి గ్రామంలో గల ప్రజలు అందరి మన్ననలు పొంది పదోన్నతిపై విజయనగరం జిల్లా, డెంకాడ మండలం ఈఓపీఆర్డీగా వెళ్తున్న శుభ సందర్భంగా గనివాడ శంకర్ జగన్నాథ్‌ను ఘనంగా సన్మానించారు. జగన్నాథ్ దంపతులకు తాటితూరు గ్రామ సచివాలయం పాలకవర్గం, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిరిగుడి సంతోషి, ఈశ్వరరావు, ఎంపిటిసి సభ్యులు ఉండబట్ల ఆదిలక్ష్మి, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పెద్దలు పల్లంటి శ్యామ్, ఉండబట్ల చిన్నారావు, గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు మద్దిల గురు నాయుడు, బోని కనకారావు సచివాలయం కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

కాఫీ రైతులకు మద్దతు ధర ప్రకటించాలి

విశాలాంధ్ర - అరకులోయ: కాఫీ రైతులకు మద్దతు ధర వెంటనే ప్రకటిం చాలని కాఫీ రైతుల సంఘం జాతీయ అధ్యక్షుడు గెమ్మెలి చిన్నబాబు డిమా ండ్ చేశారు. స్థానిక గిరిజన భవనంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాడేరు ఏజెన్సీ 11 మండలాల్లో కాఫీ పండ్లు కోత సీజన్ ప్రారంభమైందని, వీటి కొనుగోలుకు జీసీసీ ఉన్నప్పటికీ కనీస మద్దతు ధర ప్రకటించకపోవడం అన్యాయమన్నారు. మద్దతు ధర లేక దళారుల చేతుల్లో కాఫీ రైతులు మోసపోతున్నారన్నారు. రైతులకు బకాయి పడ్డ 60 కోట్లు డబ్బులు వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జీసీసీ నుండి కాఫీ రైతులకు వడ్డీ లేని రుణాలు 50,000 ఇవ్వాలన్నారు. ప్రతి రైతుకు పల్పింగ్ మిషన్, వ్యక్తిగతంగా అల్యూమినియం నిచ్చెనలు ఇవ్వాలన్నారు. ఆర్గానిక్ సర్టిఫికెట్ ప్రతి రైతుకు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కాఫీ రైతుల మండల కార్యదర్శి చిట్టం నాయక్, గురుమూర్తి, గిరిజన సంఘం అధ్యక్షులు జి.బుజ్జి బాబు, నాయకులు నాని బాబు తదితరులు పాల్గొన్నారు.

అమృత కలశం పేరిట మట్టి సేకరణ

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న మన మట్టి మన దేశం కార్యక్రమంలో భాగంగా అమృత కలశం పేరిట దేశవ్యాప్తంగా మట్టిని సేకరిస్తుండగా ముంచింగిపుట్టు మండలంలోని 23 పంచాయతీల మట్టితో కూడిన అమృత కలశాన్ని ఎంపీపీ సీతమ్మ, ఎంపీడీఓ కె.కిరణ్ కుమార్ గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అందజేశారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ మండలంలోని 23 పంచాయతీలలో ఎంజిఎన్ఆర్ఇ జిఎస్ సిబ్బంది సేకరించిన మట్టిని అమృత కలశంలో వేసి విశాఖ జిల్లా పరిషత్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి అందించేందుకు చర్యలు తీసు కుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సీసా సుభాష్ చంద్ర, వి.రమేష్, ఎం.బాబురావు, నరసింగరావు, ఎంపీటీసీలు మజ్జి, సుబ్బ లక్ష్మి, విజయలక్ష్మి, వైసీపీ నేతలు అర్జున్, పద్మారావు, తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: కేంద్ర ప్రభుత్వం చేవడుతున్న మన మట్టి మన దేశం కార్యక్రమంలో భాగంగా అమృత కలశం పేరిట దేశవ్యాప్తంగా మట్టిని సేకరిస్తుండగా అనంతగిరి మండలానికి చెందిన 24 పంచాయతీల మట్టితో కూడిన అమృత కలశాన్ని ఎంపీపీ శెట్టి నీలవేణి సంబంధిత అధికారులకు గురు వారం లాంఛనంగా అందజేశారు. ఈ అమృత కల శాన్ని విశాఖ జిల్లా పరిషత్ ద్వారా కేంద్ర ప్రభుత్వా నికి అందించేందుకు చర్యలు తీసుకుం టున్నట్లు ఎంపీడీవో హర్షిత్ తెలిపారు. ఈ కార్య క్రమంలో ఏపీవోలు అర్జున్, నాయుడు, మండల పరిషత్ సిబ్బంది లక్ష్మీనారాయణ, రామచంద్రరావు, ఫీల్డ్ అసి స్టెంట్లు వివిధ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు తెలియజేయకూడదా....

టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అనిత

విశాలాంధ్ర - యస్.రాయవరం: ప్రజా సమస్యలు తెలియజేయకూడదా అని ప్రభుత్వాన్ని టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ప్రశ్నించారు. గురువారం మండలంలో అడ్డరోడ్డు టిడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సమస్యలు పరిష్కరిస్తానని జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమం ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. కానీ అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పఠాన్ శెట్టి ఎస్.రాయవరం మండలం కేంద్రంలో స్పందన కార్యక్రమం ఏర్పాటు చేశారని ప్రజల సమస్యలు తెలియజేయడానికి వస్తుంటే విశాఖ పట్నంలో హౌస్ అరెస్టు చేయడం ఏమిటని అన్నారు. వైసిపి కార్యకర్తలు తప్ప ఎవరు స్పందనలో ఫిర్యాదు చేయకూడదా ఇటువంటి కార్యక్రమం అందరి కోసం కాదా అన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేసే సమయంలో పోలీసులు చర్యలు తీవ్రంగా ఖండిస్తు న్నామన్నారు. మండలంలో ముఖ్యంగా సాగునీరు సమస్య అధికంగా ఉందని గత నాలుగు సంవత్స రాలుగా పెద గుమ్ములూరు, మూలపాలెం, పెనుగొల్లు గ్రోయిన్‌లు దెబ్బ తినడం వల్ల సుమారు 11000 ఎకరాలు సాగు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఈ సమావేశంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, మాజీ ఎంపీపీ వై.వినోద్ రాజు, టిడిపి మండల అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, టిడిపి సీనియర్ నాయకులు ఎన్.వెంకట్రాజు, గుర్రం రామ కృష్ణ, అల్లు నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఐఏసీసీ వైస్ చైర్మన్‌గా గీతం డైరెక్టర్ శ్రీదేవి

విశాలాంధ్ర - మధురవాడ: ఇండో అమెరికన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఐ.ఎ.సి.సి) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఛాప్టర్ ఉపాధ్యక్షురాలుగా గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం వెంచర్ డెవలప్మెంట్ సెంటర్ డైరెక్టర్ దేవిరెడ్డి శ్రీదేవి ఎంపికయ్యారు. దాదాపు 55 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఐఏసీసీలో ఒక మహిళ ఉపాధ్యక్ష పదవికి ఎంపిక కావడం ఇదే మొదటిసారి కావడం విశేషం. గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ అభినందనలు తెలిపారు.

సింహాద్రి అప్పన్నకు ఆర్జిత సేవలు

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరాహ లక్ష్మీ నృసింహ స్వామివారి దేవస్థానంలో గురువారం ఆర్జిత సేవలు ఘనంగా జరిగాయి. ఉదయం స్వామివారికి స్వర్ణపుష్పార్చనలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వర్ణపుష్పార్చణ, నిత్యకల్యాణం, గరుడ సేవలు వీనుల విందుగా జరిగాయి. ఆలయ ఏఈఓ ఏడిద వీర వెంకట సూర్య భ్రమరాంబ, పర్యవేక్షకులు శ్రీనివాసు ఆధ్వర్యంలో ఆర్జిత సేవలు జరిగాయి. కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి శ్రీనివాసమూర్తి తెలిపారు.

నీటి సరఫరా ఉద్యోగులకు జీతాలు పెంచాలి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: నీటి సరఫరా విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగులకు జీతాలు పెంచాలని కోరుతూ జీవీఎంసీ లో గురువారం డిప్యూటీ మేయర్ జియ్యని శ్రీధర్‌ను, వైసీపీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావులను నీటి సరఫరా ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి సత్యం నేతృత్వంలో కలిసి వినతిపత్రం అందజేశారు. రైవాడ కాలువలో పనిచేస్తున్న 105 మంది అన్ స్కిల్డ్ వర్కర్స్‌కి రూ 15000 జీతం నుండి రూ.18500 జీతం పెంచాలని, అన్ స్కిల్డ్ వర్కర్స్‌గా పనిచేస్తూ 10 ఏళ్ళు అనుభవం ఉండి ఐటిఐ సర్టిఫికెట్లు కలిగి ఉన్న 119 మందికి కూడా 15000 జీతం నుండి 18500 జీతం పెంచాలని కోరారు.

YELAMANCHILI MUNICIPALITY
TENDER NOTICE

Yelamanchili municipality invited following tenders via 'e' procurement platform for taking up development works under 15th finance commission grant & General Funds.

Total No.of works	: 4 works (1st call for 3 works & 6th call for 1 work)
Total Estimate value	: Rs.70.00 Lakhs
Total ECV	: Rs.56.10 Lakhs
BID Starting Date & Time	: 12-10-2023 by 11.00 AM
BID Ending Date & Time	: 30-10-2023 by 03:30 PM (3 works)
BID Ending Date & Time	: 20-10-2023 by 03:30 PM (1 works) (6th call)

For details logon to www.apeprocurement.gov.in Contact Ph.No: 7337224401, 7334224407

Sd/- K.A.Kondala Rao
COMMISSIONER
YELAMANCHILI MUNICIPALITY

15న జీ తెలుగులో బ్రో ది అవతార్ ప్రసారం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: పవర్ స్టార్ పవన్ కల్యాణ్, సాయి ధరమ్ తేజ్ కలిసి నటించిన సూపర్ హిట్ సినిమా 'బ్రో- ది అవతార్' ను అక్టోబర్ 15, ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రసారం కానుందని జీ తెలుగు ప్రాంతీయ ప్రతినిధి వెల్లడించారు. ఈ సందర్భంగా జీ తెలుగు హైదరాబాద్ లోని నక్లెస్ రోడ్, పీపుల్స్ ప్లాజా వద్ద అక్టోబర్ 10, మంగళవారం సాయంత్రం అభిమానులు, మీడియా సమక్షంలో యాభై నాలుగు అడుగుల పవన్ కల్యాణ్ భారీ కటౌట్ ఆవిష్కరించిందన్నారు. ఈ సినిమాలో పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్‌లతో పాటు ప్రియా ప్రకాశ్ వారియర్, కేతిక శర్మ, బ్రహ్మానందం, రాజా చెంబోల్, రోహిణి మొల్లెటి, తనికెళ్ల భరణి కీలక పాత్రలు పోషించారని చెప్పారు.

సీనియర్ అసిస్టెంట్‌కు ఆత్మీయ వీడ్కోలు

విశాలాంధ్ర - హుకుంపేట: మండల ప్రజా పరిషత్ కార్యలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించి అనకాపల్లి జిల్లా కే.కోటపాడు మండలంలో బదిలీపై వెళ్తున్న పి.అరుణ దేవికు ఎంపిపి కూడా రాజుబాబు, ఎంపీడీవో వెంకటరావు పుష్పగుచ్చం అందించి శాలువాలతో వీడ్కోలు పలికి సన్మానించారు. ఎంపిపి మాట్లాడుతూ ఎంపీడీవో కార్యాలయంలో ఆమె విధి నిర్వహణలో ఆశక్తిగా పని చేసేవారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీ ఈఆర్డీ అశోక్ కుమార్, పంచాయతీరాజ్ ఏఈ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఇద్దరు బాలికలు ఎంపిక

విశాలాంధ్ర - యస్.రాయవరం: యస్.రాయవరం గ్రామంలో వినయ్ జూనియర్ కళాశాల కు చెందిన ఇద్దరు బాలికలు జాతీయ స్థాయి ఫుడ్ బాల్ పోటీలకు ఎంపిక అయినట్లు ప్రిన్సిపాల్ వెలగా అప్పారావు తెలిపారు. చిత్తూరు జిల్లా మదనపల్లి ఈనెల 6వ తేదీ నుండి 9వ తేదీ వరకు అండర్-19 ఈ భాగంలో ఫుడ్ బాల్ రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన స్థానిక కళాశాల బాలికలైన గుండారపు హేమా హాసిని, పులిగా సులోచన లను జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేశారని ఆయన తెలిపారు. ఈ ఎంపిక పట్ల కళాశాల చైర్మన్ బత్తుల వాసు, సిబ్బంది , విద్యార్థులు అభినందించారు.

ఓటరు జాబితా ముసాయిదా సిద్ధం

విశాలాంధ్ర - యలమంచిలి/రాంబిల్లి: పార్లమెంటు, అసెంబ్లీ సాధారణ ఎన్నికలు వచ్చే ఏడాది జరుగనున్న నేపథ్యంలో అర్హులందరినీ ఓటర్లుగా చేర్చేందుకు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా (ఈసిఐ) ఇప్పటికే సమాయత్తం అయిన విషయం తెలిసిందే. గురువారం నాడు ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నేవి డిప్యూటీ కలెక్టర్ జ్ఞానవేణి సూచనల మేరకు యలమంచిలి తాశీల్దార్ ఎస్.రాణిఅమ్మాజీ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం - 2024కు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటింటి సర్వే ద్వారా దర్యాప్తు అనంతరం నియోజకవర్గ పరిధిలో పీడబ్యుడి ఓటర్లగా 3,884మంది,18-19 సంవత్సరాల వయస్సు కలిగిన వారు 3618మంది,80 సంవత్సరాల పైబడిన వారు 1952 మందిగా నమోదు కాబడినట్లు తెలిపారు. వీటికి సంబంధించి ఇంటిగ్రేటెడ్ జాబితా ఈ నెల 27న ప్రచురణ చేయనున్నట్లు వీటిపై క్లెయిమ్స్, అభ్యంతరాలను అదే రోజు నుంచి డిసెంబర్ 9వరకు దాఖలు చేయవచ్చునని తెలిపారు. నవంబర్ 4, 5లతో పాటు డిసెంబర్ 2, 3 తేదీలలో ప్రత్యేక క్యాంపైనింగ్ నిర్వహించనున్నట్లు వాటి క్లైమ్స్, పరిష్కారానికి డిసెంబర్ 26 వరకు గడువు ఉందని తదుపరి 2024వ సంవత్సరం జనవరి 5న తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నట్టు తెలియ జేశారు. ఈ నెల 27 నుంచి ఈఆర్ఓ కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ ఓటర్ల జాబితా అందుబాటులో ఉండనున్నట్లు ఆమె తెలిపారు.కాగా నియోజక వర్గంలో 2,02,732 మంది ఓటర్లు కాగా పురుషులు 98,975,మహిళలు 1,03,742,ఇతరులు 15మందిగా ఉన్నట్లు ఎమ్మార్వో రాణిఅమ్మాజీ చెప్పారు.

వైభవంగా మరిడిమాంబ జాతర

విశాలాంధ్ర - యస్. రాయవరం : మండలంలో పెట్టుగోళ్లపల్లి గ్రామంలో మరిడిమాంబ జాతర వైభవంగా జరిగింది.

గురువారం ఉదయం నుంచే భక్తులు అమ్మవారు ఆలయంకు తమ మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు ప్రసాదాల అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అల్లు నరసింహమూర్తి, కొప్పిశెట్టి రామకృష్ణ, అల్లు మోహన్ కనకారావు, నానాజీ, శివ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ములగాడలో గడప-గడపకూ

విశాలాంధ్ర - మల్కాపురం: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా జీవీఎంసీ 58వ వార్డు ములగాడ-2 సచివాలయ పరిధిలో గల శ్రీరాంనగర్, కుంచమ్మ కాలనీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు డ్రైనేజ్ సమస్యను సమన్వయకర్త ఆనంద్ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే టిడ్కో ఇళ్ల గురించి సమస్యను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్ గులుగింధల లావణ్య, వార్డు అధ్యక్షులు గులిగిందల కృష్ణారావు, మండల క్లస్టర్ అధ్యక్షులు ఆంగా రాంప్రసాద్, జెసిఎస్ కన్వీనర్ పిల్ల కన్నబాబు, సచివాలయ కన్వీనర్లు పిట్ట అప్పల రెడ్డి, సిరిపురం సత్యవతి, వేణుగోపాల్ రెడ్డి, సూర్య ప్రసాద్ రెడ్డి, కన్నబాబు, రాంబాబు, రామారావు, చిప్పల సంతోష్, పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాసరాజు, సత్యనారాయణరెడ్డి, చిన్న సత్యనారాయణరెడ్డి, పిలక వెంకటరమణ, కోట సుబ్బలక్ష్మి, బర్రి సంతోష్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు చుక్క వరలక్ష్మి, తోనంగి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సత్య సాయి వాటర్ వర్కర్‌ల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

విశాలాంధ్ర - మారేడుమిల్లి: మారేడుమిల్లి ఏరియాలో దాదాపు 150 గ్రామాలకు మంచినీరు అందిస్తున్న సత్య సాయి వాటర్ స్కీంలో పనిచేస్తున్న వర్కర్లకు గత 18 నెలల నుండి వేతనాలు పెండింగ్లో ఉన్నాయని, తక్షణమే ఆ వేతనాలను విడుదల చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ డిమాండ్ చేశారు. గురువారం మారేడుమిల్లిలో జరిగిన సిఐటియు మండల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వెంకట్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో సత్య సాయి వాటర్ పథకం ద్వారా ప్యూరిఫైడ్ వాటర్ ని గిరిజన ప్రజలకు ఇస్తూ వారి ఆరోగ్యాలు కాపాడుతున్నటువంటి సత్యసాయిలో పనిచేస్తున్నటువంటి వర్కర్స్‌కి రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు చెల్లించకుండా దుర్మార్గంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. 18 నెలల వేతనాలు లేకపోవడంతో అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో దాసు, హైమా, బేబీ దేవి, చిరంజీవి, మంగ, వీరమణి, రాజ్యలక్ష్మి, రాజేశ్వరి, లక్ష్మిప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

నియంతృత్వ పోకడలకు చరమగీతం పాడుదాం

విశాలాంధ్ర - చింతపల్లి: ప్రతిపక్ష నేత చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ బాబుతో నేను అనే కార్యక్రమాన్ని ఆ పార్టీ అల్లూరి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి లక్ష్మణరావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. వైకాపా ప్రభుత్వ నియంతృత్వ పోకడలకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైంది అన్నారు. ఈ సందర్భంగా బాబుతో నేను కరపత్రాలను చేతబట్టుకొని వైకాపా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ అరకు పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి జ్ఞానేశ్వరి, ఇతర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పాయకరావుపేట: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుని వెంటనే విడుదల చేయాలని ఆ పార్టీ నాయకులు పట్టణంలోని నూకాలమ్మ వీధిలో ఇంటింటికి తిరుగుతూ

కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, పల్లా విలియం కేరి, జూరెడ్డి ప్రసాద్, సూరా సుబ్రహ్మణ్యం, వేములపూడి అప్పారావు, గంపల చినరాజు, వీసం మహేష్, రాజాన ఆది, చిరుకూరి పేర్రాజు, బోడపాటి శ్రీను, ఎం. దుర్గాప్రసాద్, దువ్వి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులచే వెట్టిచాకిరీ చేయించడం సరికాదు

విశాలాంధ్ర - జీకేవీధి: విద్యార్థులచే వెట్టి చాకిరికి ప్రభుత్వం, అధికారులే కారణమని సిపిఎం మండల కార్యదర్శి, గాలికొండ ఎంపిటిసి అంపురంగి బుజ్జిబాబు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ జీకెవీధి మండలం రింతాడ బాలికల ఆశ్రమ పాఠశాలలో మంచినీటి సమస్య రావటంతో విద్యార్థినులచే పాఠశాల బయటి నుంచి నీళ్లు తెచ్చుకుంటున్న, వీడియోలు, పత్రిక ప్రకటనలు మరువక ముందే దారకొండ బాలుర ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు గ్యాస్ సిలిండర్లు, బియ్యం బస్తాలు మోసుకుంటున్న

వీడియోలు, పత్రిక ప్రకటనలు వెలుగులోకి రావటం చూసిన తల్లిదండ్రులు మా పిల్లాలను చదువుకోవడానికి స్కూల్‌కి పంపిస్తే ఇలా వెట్టిచాకిరి చేయిస్తున్నారని ఆందోళన చెందుతున్నారన్నారు. దీనికి కారణం ప్రభుత్వం,సంబంధించిన అధికారులు కాదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల అధ్యక్షులు కొర్రా బాలయ్య, సెక్రటరీ ముర్ల చంటిబాబు, సిఐటియు మండల కార్యదర్శి గడుతూరి సత్యనారాయణ, బాబురావు, కొండబాబు పాల్గొన్నారు.

గుండె ఆగిపోయే విషయంలో అవగాహన అవసరం

- కార్డియాలజిస్ట్ డాక్టర్ హరిత కుమారి లాండా

విశాలాంధ్ర - విశాఖపట్నం: గుండె రక్తాన్ని బాగా పంప్ చేయ లేకపోవడాన్ని గుండె వైఫల్యం అంటారని, ఇది మూత్రపిండాల వంటి ముఖ్యమైన అవయవాలకు తగినంత రక్త ప్రసరణకు దారితీస్తుందని, ఊపిరితిత్తుల వంటి అవయవాలలో ద్రవం పేరుకుపోతుంది. గుండె వైఫల్యం అంటే గుండె కొట్టుకోవడం ఆగిపోయిందని అర్థం కాదని కార్డియాలజిస్ట్, డాక్టర్ హరిత కుమారి లాండా అన్నారు. ఈ పరిస్థితి ఖచ్చితంగా తీవ్రమైనది, దీనికి సురక్షితమైన సమర్థవంతమైన చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ చికిత్సలు గుండె వైఫల్యం యొక్క లక్షణాలను ఉపశమనం చేస్తాయని, ఎక్కువ కాలం జీవించడంలో సహాయ పడతా యన్నారు. ఈ చికిత్సల గురించి సరైన అవగాహన ఆరోగ్య అవగాహన గుండె వైఫల్యం విషయంలో రోగి సాధారణ జీవితానికి తిరిగి రావడానికి సహాయపడుతుందన్నారు. గుండె వైఫల్యం యొక్క స్వభావం, కారణాలు ప్రభావాలను రోగి అర్థం చేసుకోవడానికి విద్య సహాయపడుతుందన్నారు. గుండె జబ్బుల నిర్వహణ కార్యక్రమాలు రోగులకు శిక్షణనిస్తుండగా, ఇటువంటి అవగాహన కార్యక్రమాలు గుండె జబ్బుతో బాధపడుతున్న వ్యక్తి యొక్క జ్ఞానం, స్వీయ-సంరక్షణ, స్వీయ-నిర్వహణను పెంచడంలో ప్రభావ వంతంగా నిరూపించబడ్డాయన్నారు. డాక్టర్ ప్రకారం, ఆరోగ్య సంరక్షణ పట్ల సానుకూల దృక్పథాన్ని కలిగి ఉండటం చాలా ముఖ్యమని, ఒకరి హృదయాన్ని బాగా అర్థం చేసుకోవడం దానిని ఆరోగ్యంగా ఉంచడానికి ప్రయత్నాలు చేయడం వంటి అంశాలు హృద్రోగుల పరిస్థితిని మెరుగు పరచడంలో సహాయపడ తాయన్నారు. అంతే కాకుండా హృద్రోగులు తమ ఆరోగ్యాన్ని మెరుగ్గా ఉంచుకోవడానికి, రోజూ నడవడం, ఏదో ఒక పనిపై దృష్టి పెట్టడం, మనసును, హృదయాన్ని తేలికగా ఉంచుకోవడానికి ఏదైనా కళలో పాలుపంచుకోవడం వంటి కొన్ని ప్రత్యేక విషయాలను కూడా గుర్తుంచుకోవాలని సూచించారు.

ఇదేమి ధర్మం ... ఎమ్మెల్యే ధర్మశ్రీ గారు...???

విశాలాంధ్ర - చోడవరం: చోడవరం చుట్టుపక్కల ప్రభుత్వ నిధులతో చేపట్టిన రోడ్డు మరమ్మత్తు పనుల్లో "ధర్మం" గాడి తప్పుతోందని స్థానికులు, ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. చోడవరం నుండి లక్ష్మీపురం మీదుగా దామునాపల్లి వరకు సుమారు 5 కిలోమీటర్ల మేర ఏ.పి.ఏ.ఎం. నిధులు రూ.52.86లక్షలతో తారు రోడ్డు నవీకరణ చేయడానికి ఆగష్టు 29న ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మ శ్రీ శంఖుస్థాపన చేశారు. నిత్యం జన సంచారం, చిన్న, భారీ వాహనాలు ప్రయాణాలతో బిజీగా ఉండే ఈ రోడ్డులో ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు విస్తరించేందుకు ఎమ్మెల్యే ధర్మ శ్రీ ప్రభుత్వ జి.వో. ను గతంలో ప్రెస్ మీట్ లో బహిరంగంగా చూపించారు. దీంతో ఆర్ అండ్ బి అధికారులు మార్కింగ్ చేశారు. కానీ ఈ రోడ్ లో నివాసముంటున్న ఎమ్మెల్యే సోదరుడు ఇంటిలో సగం వరకు ఆర్ అండ్ బి అధికారులు వేసిన రోడ్ విస్తరణ మార్కింగ్ రావడంతో ఖంగు తిన్నారు. తక్షణమే హుటాహుటీన ప్రభుత్వ జి.ఓ.లో మార్పులే చేశారో లేక అధికారులను రోడ్ కాంట్రాక్టర్ ను ఎమ్మెల్యే వారించారో, తెర వెనుక ఏమి జరిగిందో తెలియదు కానీ, తాత్కాలికంగా రోడ్ విస్తరణ విరమించి 12 అడుగుల వెడల్పుతో సుమారు 2.5 కిలో మీటర్లు మాత్రమే అనగా లక్ష్మి గార్డెన్స్ వురఫ్ అటవీ శాఖ పాత వెదురు డిపో వరకు మాత్రమే రోడ్ వేసి మమ అనిపించేసారని స్థానికులు ఆరోపిస్తున్నారు. బాగా వున్న రోడ్ల పై తారు పూత వేస్తున్నారని, లక్ష్మీపురం, ధామునాపల్లి రోడ్లు గోతులుగా మారాయని, వాటిని కూడా మరమ్మత్తులు

చేయాలని లక్ష్మీపురం వైస్ సర్పంచ్ ఎస్.ఆది గణపతి నాయుడు, ఎం.పి.టి.సి.లు రెహ్మాన్, సి.హెచ్.వీరన్న, ఎస్.ఎమ్.సి. చైర్మన్ భూతనాదు రామారావు, గ్రామస్థులు కలిసి ఆర్ అండ్ బి అధికారులను కోరినప్పటికీ వారు స్పందించలేదన్నారు. 5 కిలో మీటర్ల మేర రోడ్లు నవీకరణ అంటూ రూ.52.86లక్షలు ప్రభుత్వ నిధులతో సగానికి లోపునే పాత రోడ్ కు తారు పూత పూస్తూ సరిపెడుతున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

వడ్డీ వ్యాపారస్తుడుపై గుర్తు తెలియని దుండగుల దాడి

విశాలాంధ్ర - చింతపల్లి: వడ్డీ వ్యాపారస్తునిపై గుర్తు తెలియని దుండగులు దాడి చేసిన సంఘటన మండలంలోని తమ్మంగుల పంచాయతీ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం అనపర్తి సచివాలయ పరిధిలోని బలబద్రపురం గ్రామానికి చెందిన ఉగ్గిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిపై గుర్తు తెలియని దుండగులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచి సుమారు రూ. 50 వేలు నగదు, సెల్ పోను స్వాధీనం చేసుకొని పరారయ్యారు. తమ్మంగుల పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల ప్రజలకు శ్రీనివాస్ రెడ్డి వడ్డీపై నగదు ఇచ్చి వసూలు చేస్తుండేవాడు. వడ్డీ సొమ్ము వసులు చేసుకుంటూ అన్నవరం మీదుగా చింతపల్లి ప్రయాణమైన శ్రీనివాస్ రెడ్డి పై దుండగులు తమ్మంగుల, అన్నవరం పంచాయతీల మధ్య ఘాటీలో మాటు వేసి గొడ్డలితో దాడి చేశారు. శ్రీనివాస్ రెడ్డి స్పృహ తప్పి కింద పడిపోవడంతో మృతి చెందాడని భావించిన దుండగులు శ్రీనివాస్ రెడ్డిని అక్కడ వదిలేసి పారిపోయారు. దుండగులు పారిపోయిన విషయాన్ని గమనించిన శ్రీనివాస్ రెడ్డి మెల్గాని అక్కడి నుంచి అన్నవరం వరకు అతి కష్టం మీదుగా గాయాలతో శరీరమంతా రక్తం కారుతూ గ్రామంలోకి రావడంతో అన్నవరం చుట్టుపక్కల గ్రామస్తులు 108 వాహనానికి సమాచారం అందించి చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. సంఘటనపై అన్నవరం ఎస్సై రాము కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజారక్ష

విశాలాంధ్ర - డుంబ్రిగూడ: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా ఆరోగ్యాన్ని కాంక్షిస్తూ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజారక్షణని అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ చెప్పారు. మండలంలోని గుంటగన్నెల పంచాయతీ కేంద్రంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే వివిధ రకాల వ్యాధుల బారిన పడ్డ గిరిజనులకు సలహా సూచనలు ఇస్తూ వైద్యులు అందించే వైద్య సేవలు పొందాలని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈశ్వరి, జడ్పిటిసి జానకమ్మ, వైసిపి ఆనందరావు, వైసీపీ మండల అధ్యక్షుడు మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షుడు జగ్గు నాయుడు, వైసీపీ మండల మాజీ అధ్యక్షుడు గోపాల్ శెట్టి, మండల నాయకులు సింహాచలం, కృష్ణారావు, శ్రీరాములు, గణపతి తదితరులు పాల్గొన్నారు.

అరకులోయ: జగనన్న ఆరోగ్య సురక్ష గిరిజనులకు ఒక వరమని వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపిటిసి బూర్జా సుందరరావు అన్నారు. గురువారం మాజీ సర్పంచులు గొల్లోరి ప్రసాద్, పొట్టంగి రాంప్రసాద్, వైసీపీ యువ నాయకులు చిన్నయ్య,



పాంగి పరశురాం, ధర్మ తమ బృందంతో కలసి ఇరగాయి, లోతేరు పెదవలస, బస్కి కుంటిరంగిని, కురిడి, జంగిడివలస గ్రామాలలో వైఎస్సార్సీపీ నాయకులు జగనన్న ఆరోగ్య సురక్షపై విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ నాయకులు మాట్లాడుతూ గిరిజనులకు అందని ద్రాక్షగా మారిన వైద్యాన్ని మన జగనన్న ప్రభుత్వం మరింత ప్రజల ముంగిట్లో చేరువ చేసిందని అన్నారు. అందరూ తప్పనిసరిగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

రాంబిల్లి: మండలంలో గోకివాడ గ్రామ సచివాలయ పరిధిలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదల పట్ల అత్యు న్నతంగా ఆలోచించి వారికి ఉచితంగా గుణా త్మక వైద్య సదుపాయాలను అందించాలనే ఉద్దేశ్యంతో ఆరోగ్య సురక్షను ప్రవేశ పెట్టారన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ డిసిసిబి చైర్మన్ యువి సుకుమార్ వర్మ, తహశీల్దార్ పి.భాగ్యవతి, ఎంపిడిఓ కె.ఎస్. కొండలరావు, జెడ్పిటిసి దూళి నాగరాజు, వైసీపీ మండల కన్వీనర్ పిన్నమరాజు రాదా సుందర సుబ్బ రాజు (కిషోర్ రాజు), మాజీ మండల కన్వీనర్ జి.శ్రీ నుబాబు, సచివాలయ కన్వీనర్ కొవిరి రామకృష్ణ, గ్రామ సర్పంచ్ నీరుకొండ శారద వెంకట సూర్యనా రాయణ, ఎంపీటీసీ అల్లవరపు నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి బి.లీల పాల్గొన్నారు.

హుకుంపేట: మండలంలోని మతం పంచాయతీ కేంద్రంలో గల ప్రాథమిక పాఠశాల ఆవరణలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్యలింగం, ఎంపీపీ కూడ రాజుబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలి పారు. కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి శివామణి సాయి, ఎంపీడీవో వెంకటరావు, స్థానిక సర్పంచ్ ఎం.శాంతి కుమారి, ఎంపీటీసీ, ప్రత్యేక వైద్యాధికారులు ప్రశాంత్, అనూష, ఈవోపిఆర్డి అశోక్ కుమార్, సచివాలయ సిబ్బంది,

అంగన్వాడి సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి : సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని వైసిపి నగర ప్రతినిధి యతిరాజు నాగేశ్వరరావు అన్నారు. జివిఎంసి 94వ వార్డు, వెంకట సాయి నగర్ యూపిహెచ్ వద్ద గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని

ఆయన సందర్శించారు. వైద్యులు, సిబ్బందితో మాట్లాడి జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అందిస్తున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. రోగులను పలకరించి ప్రభుత్వ సేవలను వివరించారు. అనంతరం వైద్యాదికారి డాక్టర్ విష్ణు మాట్లాడుతూ నాలుగు సచివాలయాలకు సంబంధించి ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు న్యూట్రిషన్ ఫుడ్ గురించి వివరించారు. ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అనంతగిరి: జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రతి ఒక్కరికి ఆరోగ్య పరంగా మేలు జరుగుతుందని పలురువు అన్నారు. మండలంలోని బొర్రా, కోనాపురం పంచాయతీల ప్రజలకు బొర్రాలో జగనన్న ఆరోగ్య సురక్షను ఏర్పాటు చేశారు. ఈ

సందర్భంగా పలువురు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని ప్రజలందరికీ ఆరోగ్యం ఇవ్వాలని జగనన్న ఆరోగ్య సురక్ష పథకం తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి నీలవేణి, వైసీపీ మండల అధ్యక్షుడు రెగబోయిన బోయిన స్వామి, కార్యదర్శి ఉభయ దుంబు, సూపర్ సర్పంచ్ గుబయి రఘునాథ్, కోనాపురం సర్పంచ్ గుబాయి అప్పలమ్మ, స్థానిక సర్పంచ్ జర్నీ అప్పారావు, తహశీల్దార్ రాంబాయి, ఆర్ఐ శంకర్రావు, సెక్రెటరీ రెడ్డి, వీఆర్ఏలు పాల్గొన్నారు.

జీకేవీధి: జికేవీధి మండలం సంకాడ గ్రామ పంచాయితీలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపిపి బోయిన కుమారి, జడ్పిటిసి కిముడు శివ రత్నం, మండల అధ్యక్షులు టబ్బిలి లక్ష్మణ్, ఎంపిడిఒ ఉమా మహేశ్వరరావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీదేవి, తహశీల్దార్ ప్రసాద్, ఈఓపిఆర్‌డి పాపారావు, పంచా యతీ కార్యదర్శి అరుణ్ కుమార్, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

గంజాయితో ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

విశాలాంధ్ర - రాజవొమ్మంగి: రాజవొమ్మంగి మండలం జడ్డంగి పోలీసు స్టేషన్ పరిధిలో నర్సీపట్నం నుండి ఏలేశ్వరం పోవు రహదారిపై జడ్డంగి శివారున ఉన్న శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం వద్ద గంజాయితో ఇద్దరు వ్యక్తులు పట్టుబడ్డారు. ముందస్తు సమాచారం మేరకు జడ్డంగి ఎస్ఐ రఘునాదరావు సిబ్బంది తో వాహన తనిఖీ చేయగా చేయుచుండగా ద్విచక్ర వాహనంపై ఇద్దరు వ్యక్తులు 21 కేజి ల గంజాయి రవాణా చేస్తూ పట్టు బడ్డారని తెలిపారు.

ఆర్డీఓ సమీక్ష

విశాలాంధ్ర - మాకవరపాలెం: మాకవరపాలెం తహశీల్దార్ కార్యాలయంలో ఆర్డీఓ సమీక్ష నిర్వహించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలు ఆరోగ్యం పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యం అందించమని వైద్యాధికారులకు సూచ నలు ఇమ్మని తహశీల్దార్ ప్రసాదరావుకి ఆర్డీఓ జయరాం సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శంకరావు, సర్వేయర్ శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం మండల సమావేశం

విశాలాంధ్ర -రాంబిల్లి: సీపీఎం పార్టీ రాంబిల్లి మండల సమావేశాన్ని రుత్తల రాంబాబు అధ్యక్షతన గురువారం ఉదయం నిర్వహించినట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కమిటీ సభ్యురాలు కె.లోకనాథం, బి.ప్రభావతిలు మాట్లాడుతూ నేవల్ బేస్ నిర్వాసితుల సమస్యలపై జిల్లా అధికారులు తక్షణమే స్పందించి పరిష్క రించాలని డిమాండ్ చేశారు. నేవి నిర్వాసితుల ఆందోళన సమయంలో ఇచ్చిన హామీలు నేటికి కూడా నెరవేర్చకపోవడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆర్.రాము, మండల శాఖా కార్యదర్శి జి.దేముడు నాయుడు, అచ్యుతాపురం సీపీఎం నాయకులు కె.సోము నాయుడు, నాయకులు ఆర్.రాంబాబు, ఎన్.నారా యణరావు, సి.హెచ్.నూకన్న, సి.హెచ్.నూకరాజు, వై.రాము, సి.హెచ్. రా మకృష్ణ, జి.రామలక్ష్మి, సి.హెచ్.లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి బెహరా పరామర్శ

విశాలాంధ్ర - గోపాలపట్నం: 91వ వార్డు లక్ష్మీ నగర్ లో నివాసం ఉంటున్న కె.ఆదినారాయణ ఇటీవల ప్రమాదానికి గురై గాయపడడంతో జీవీఎంసీ కో ఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు పరామర్శించారు. త్వరలోనే కోలుకొని ఎప్పటిలాగే పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొవాలని అన్నారు. అదేవిధంగా 91వ వార్డు 483 సచివాలయంలో సచివాలయం సిబ్బంది, వాలంటరీలతో సమావేశం జరిగింది. ఈ సమా వేశంలో 91వ వార్డు అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు మాట్లా డుతూ రామకృష్ణ నగర్ పెట్రోల్ బంక్ యాక్సిస్ బ్యాంక్ దగ్గర నుండి గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో 92వ వార్డు అధ్యక్షులు జి.అప్పలస్వామి నాయుడు, దేరెడ్ల సత్యనారాయణ రెడ్డి, ఊటపల్లి గోవిందు, కొమ్మనాపల్లి త్రినాధరావు, మార్కండేయ రాజశేఖర్, బి.రమేష్, పోకల అర్జున్, భాను, అప్పల నరసయ్య పాల్గొన్నారు.

14న బౌద్ధ ధర్మ చక్ర మహోత్సవం

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: ఈనెల 14న నిర్వహించనున్న 67వ ధర్మ చక్ర మహోత్సవాన్ని జయప్రదం చేయాలని అంబేద్కర్ మెమో రియల్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు కళ్యాణరావు, జేవి.ప్రభాకర్ కోరారు. గురువారం అంబేద్కర్ భవన్లో జరిగిన సమావేశంలో ఈ మేరకు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ 1956 అక్టోబర్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లక్షలాది మందితో బౌద్ధాన్ని స్వీకరించారని, నాటి నుంచి ప్రతి ఏటా ధర్మచక్ర మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. బౌద్ధ ధర్మం భారతీయ సంస్కృతికి నిదర్శనం అన్నారు. ఈ సమావేశంలో ఎం.మల్లయ్య రాజు, బి.గౌతం, ఆర్.సరస్వతి పాల్గొన్నారు.

బాపడుపాలెంలో కొండ చిలువ హల్ చల్

విశాలాంధ్ర - పరవాడ: పరవాడ మండలం భరణికం పంచాయతీ పరిధి బాపడుపాలెంలో కొండ చిలువ హల్ చల్ చేసింది. అందుకూరి నాగేంద్రకుమార్ ఇంటి ముందు రోడ్డుపై సుమారు 12 అడుగుల కొండ చిలువ ప్రత్యక్షమైంది. వెంటనే చుట్టు పక్కల వారిని పిలవడంతో పలువురు వచ్చి కొండ చిలువను ఎటూ వెళ్లకుండా అతి కష్టం మీద ఓ డ్రమ్ములో బంధించారు. అనంతరం ఉదయం స్నేక్ స్నాచర్ కిరణ్‌కు సమాచారం ఇచ్చారు. స్నేక్ స్నాచర్ వచ్చి కొండ చిలువను పట్టుకొని అటవీ ప్రాంతంలో విడిచి పెట్టారు.

సెప్టిక్ ట్యాంక్‌లో పడ్డ ఆవు

విశాలాంధ్ర - సీలేరు: సెప్టిక్ ట్యాంక్‌లో పడిపోయిన ఆవును స్థానికులు కాపాడారు. జికేవీధి మండలం సీలేరు 8వ క్రాస్ రోడ్డు వెనుక సెప్టిక్ ట్యాంక్‌లో గురువారం ఉదయం ఓ ఆవు పడిపోయింది. దీన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి పంచాయతీ సిబ్బంది సహకారంతో తాళ్ల సాయంతో ఆవును బయటకు తీసి రక్షించారు.

రైతులంతా సంఘటితం కావాలి

విశాలాంధ్ర - కె.కోటపాడు: రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర రాక నష్టాలు ఊబిలో చిక్కుకుపోతున్న అన్నదాత అభివృద్ధి చెందాలంటే రైతులంతా సంఘటితం అవ్వాల్సిన అవసరం ఉందని ఏపీ చెరుకు సంఘం కార్యదర్శి వేచలపు కాసుబాబు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏపీ రైతు సంఘం ప్రథమ మహాసభ ఈ నెల 15వ తేదీన అనకాపల్లిలో ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా ఆనాటి సభలో రైతుల కోసం అనేక తీర్మానాలు చేయడం జరుగుతుందన్నారు.

పంట రుణాలు మాఫీ చేయాలని, ప్రతి ఎకరాకు పదివేల రూపాయలు సాగు సాయం అందించాలని తదితర తీర్మానాలు చేయనున్నట్టు తెలిపారు. ఈ మహాసభలకు జిల్లాలో ఉన్న రైతులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాల్సిందిగా ఆయన కోరారు.

విశాలాంధ్ర
➡ విశాఖపట్నం
➡ అనకాపల్లి
➡ అల్లూరి సీతారామరాజు

ఏపీ టూరిజం కార్మికుల సమ్మె బాట

విశాలాంధ్ర అరకులోయ: అల్లూరి సీతారామరాజు జిల్లా, పరిధిలో ఉన్న ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ లో వివిధ కేటగిరీలో నిర్వహిస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో భాగంగా సమ్మె చేయనున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి వి. ఉమామహేశ్వరరావు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అనేక సందర్భంలో టూరిజం కార్మికుల సమస్యను టూరిజం యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లామన్నారు. గత ఏడాది సెప్టెంబర్ 14న టూరిజం ప్రిన్సిపల్ సెక్రెటరీకు అలాగే మేనేజింగ్ డైరెక్టర్, ఎస్సీ ఎస్టీ కమిషనర్, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ సమక్షంలో విజయవాడ సెక్రటేరియట్ లో ఏపీ టూరిజం కార్మికుల సమస్యలను వారి సమక్షంలో తెలియ చేయడంతో మొత్తం ఆంధ్రప్రదేశ్ టూరిజం శాఖ నుంచి సమీక్ష సమావేశం కూడా నిర్వహించడం జరిగిందన్నారు. అయినప్పటికి నేటికీ సంవత్సరాలు గడుస్తున్న ఏపీ టూరిజం కార్మికుల ఏ ఒక్క సమస్య కూడాను పరిష్కరించ లేదన్నారు. ఈ నెల 22 తర్వాత సమ్మె చెయ్యాలనుకున్నట్లు నిర్ణయించుకున్నామని ఉమా మహేశ్వరరావు పేర్కొన్నారు. టూరిజం కార్మికుల సమస్యలను తక్షణమే డిమాండ్లను పరిష్కారం చేయాలని, కార్మికుల సంఘం ఆధ్వర్యంలో గురువారం మొదటి రోజుగా నల్ల బ్యాడ్జి నిరసన తెలియజేశారు. ఈ తరుణంలో టూరిజం యాజమాన్యం డిమాండ్లను పరిష్కరించనిచో ఈ నెల 22 నుంచి సమ్మె బాట పడతామని టూరిజం కార్మికులు నిర్ణయించడం జరిగిందని ఆయన తెలిపారు.

జగనన్న ఆరోగ్య సురక్షలో

తెలంగాణ ప్రభుత్వ టానిక్‌లు పంపిణీ

విశాలాంధ్ర - పాయకరావుపేట: అనకాపల్లి జిల్లా, పాయకరావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన టానిక్ లను ఆరోగ్య సిబ్బంది పంపిణీ చేశారు. సుమారు 500 పైగా ఆరోగ్య సురక్షలో వైద్యులు పరీక్షలు చేయగా కొంతమందికి దగ్గు టానిక్ లను సిబ్బంది పంపిణీ చేశారు. అయితే ఈ టానిక్కులపై తెలంగాణ ప్రభుత్వం సరఫరా చేసినట్లుగా లోగో ముద్రించబడి ఉంది. ఆరోగ్య సిబ్బంది ఇచ్చిన దగ్గు టానిక్ ఆమ్ బ్రక్సోల్ హైడ్రోక్లోరైడ్ అనే దాని మీద మాత్రమే తెలంగాణ ప్రభుత్వం ముద్ర వేసి ఉన్నది. టానిక్ లు తీసుకున్నవారు తెలంగాణ ముద్రలను చూసి అవాక్కయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రభుత్వం టానిక్ లు

మంజూరు మంజూరు చేయడమేమిటని చర్చించుకున్నారు. అయితే తెలంగాణ మందులు సరఫరాపై ఆరోగ్య సిబ్బంది ని ప్రశ్నించగా తెలంగాణ మందులు ఎలా వచ్చాయో తమకే తెలియదని సమాధానం ఇచ్చారు.

జగనన్నకు రుణపడి ఉంటాం

విశాలాంధ్ర - అనంతగిరి: రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాలకు ఏమి కావాలో తనంతట తాను తెలుసుకొని అడగకుండానే అన్ని ఇస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రుణపడి ఉన్నామని ఎంపీపీ శెట్టి నీలవేణి వ్యాఖ్యానించారు.

అనంతగిరి బాలికల పాఠశాల వద్ద మండలంలోని ప్రాథమిక పాఠశాలలకు మధ్యాహ్న భోజనాన్ని వండేందుకు ప్రభుత్వం నుంచి సరఫరా చేసిన వంట పాత్రలను ఆమె నిర్వహణ కమిటీలకు అందజేశారు. జగనన్న గోరుముద్ద పథకం ద్వారా మధ్యాహ్న భోజనాన్ని వండేందుకు వంట పాత్రలు లేవని ఇప్పటికే పలు పాఠశాలలో నిర్వాహకులు ఇబ్బందులు ఎదుర్కొంటుండగా ఆ సమస్యను ముందుగానే గుర్తించిన ముఖ్యమంత్రి ఈ విధంగా ప్రతి పాఠశాలకు వంట పాత్రలను పంపడం జరిగిందని ఆమె తెలిపారు. మండలంలో 160 పాఠశాలలకు వంట పాత్రలు పంపిణీ చేశారు.

ఇప్పటికే విద్యా వైద్య రంగాల్లో పెనుమార్పులు తీసుకుని వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి మరో అడుగు ముందుకు వేసి నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించే విధంగా గోరుముద్ద పథకం ద్వారా చర్యలు తీసుకున్నారని నిర్వాహకులు ఇబ్బందులు ఎదుర్కోకుండా నేడు వంట పాత్రలను పంపిణీ చేశామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కే.బాలాజీ మండల సహాయ గిరిజన సంక్షేమ అధికారి వెంకటరమణ ఉపాధ్యాయులు సమిరెడ్డి నగేష్, అచ్చిబాబు ,సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

దొగ్గవానిపాలెం స్థలాన్ని ప్రజల అవసరాలకు కేటాయించండి

విశాలాంధ్ర - పెందుర్తి: మండలంలోని దొగ్గవానిపాలెం కాలనీలో గల ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు కొందరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని మాజీ కార్పోరేటర్ శరగడం చినఅప్పలనాయుడు ఆవేదన వ్యక్తం చేసారు. తప్పుడు పత్రాలు సృష్టించి ప్రభుత్వ స్థలాన్ని కొట్టేయడానికి ప్లాన్ వేసారని, కబ్జాదారుల నుండి ఆ భూమిని కాపాడి ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేసారు. ఈ మేరకు కాలనీ వాసులతో కలిసి కలెక్టరేట్లో డిఆర్ఓకి వినతి పత్రం అందజేసారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని డిఆర్ఓ హామీ ఇచ్చినట్లు కాలనీవాసులు తెలిపారు. కాలనీలోని సర్వే 121/3లో ఉన్న 1.98 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని శుభకార్యాలు, పండగలకు గత 50 ఏళ్లుగా అక్కడి ప్రజలు ఉపయోగిం చుకుంటున్నారని అన్నారు. దీనిపై సమగ్ర దర్యాప్తు జరిపి ప్రభుత్వ స్థలాన్ని కాపాడి ప్రజలకు ఉపయోగపడేలా చూడాలని శరగడం ఉన్నతాదికారులను కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - ఆనందపురం: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జోన్ 3 పోలాకి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు విద్యుత్ మరమ్మత్తులకై శుక్రవారం ఉదయం 09.00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని ఏఈ సురేష్ కుమార్ తెలిపారు. మండలంలో పెద్దిపాలెం, పల్లిపేట, మచ్చవానిపాలెం, బీ.పీ.కల్లాలు, పొడుగుపాలెం, చందక, గొట్టిపల్లి, వెంకటా పురం, జగన్నాధాపురం, బోని రోడ్ తదితర ప్రాంతాల్లో సరఫరా వుండదని అన్నారు.

ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - భీమిలి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కృష్ణాపురం చిప్పాడ పంచాయతీ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. వివిద రకాలైన స్టాల్స్ ను వైద్య సిబ్బంది అందిస్తున్న వైద్య సేవలను పర్యవేక్షించడం జరిగింది. అలాగే సీసీ రోడ్డు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, వైద్య సిబ్బంది, మండల యంపిపిలు, వైస్ యంపిపిలు, జెడ్పిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలి

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: ప్రతి గిరిజన రైతు గంజాయి సాగును విడిచిపెట్టి ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని అప్పుడే కుటుంబాలతో సంతోషంగా ఉండే అవకాశం ఎక్కువ ఉందని ముంచింగి పుట్టు ఎస్ఐ కే రవీంద్ర అన్నారు. మండలంలో గల మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన భూసిపుట్ కుమడ పంచాయతీ పలు గ్రామాల్లో స్థానిక ఎస్సై కే రవీంద్ర ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా గ్రామాలను సందర్శన చేశారు. గంజాయి సాగు చేయటం విక్రయించటం చట్టరీత్యా నేరమని పిడి యాక్ట్ వలన కలిగే అనర్థాలపై గ్రామ యువతకు గ్రామస్తులకు సలహాలు సూచనలు అందించారు. అలాగే యువతకు వాలీ బాల్ కిట్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ పార్టీ ఏపీఎస్పీ పోలీస్ బలగాలు పాల్గొన్నాయి.

సీనియర్ రెజ్లింగ్‌లో విజేతగా నిలిచిన చోడవరం విద్యార్థి

విశాలాంధ్ర - చోడవరం: ఇటీవల హర్యానాలో జరిగిన సీనియర్ రెజ్లింగ్ జాతీయ ఛాంపియన్షిప్ పోటీల్లో జి. మనీష్ బ్రాంజ్ మెడల్ సాధించి తృతీయ స్థానంలో విజేతగా నిలిచాడు. చోడవరం విద్యార్థి డిగ్రీ కళాశాలలో మనీష్ డిగ్రీ చదువుతున్నాడు. నవంబర్ నెలలో రష్యా లో జరిగే రెజ్లింగ్ ప్రపంచ ఛాంపియన్షిప్ పోటీలకు భారత్ తరపున ప్రాతినిధ్యం వహించే అవకాశం వచ్చిందని తెలిపారు. బ్రాంజి మెడల్ సాధించిన మనీష్ ను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, పలువురు ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, తల్లి తండ్రులు అభినందించారు.

కొర్రా రామలక్ష్మిని కుంభా రవిబాబు పరామర్శ

విశాలాంధ్ర - అనంతగిరి: రాష్ట్ర ఎస్టి ఎస్టి కమీషన్ సభ్యురాలు కొర్రా రామలక్ష్మికి పితృవియోగం కలగడంతో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా రవిబాబు ఎస్.కోటలోని ఆమె ఇంటికి వచ్చి పరామర్శించారు. ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి ఎంపీపీ శెట్టి నీలవేణి, వైసీపీ నాయకులు గుబాయ్ డొంబు, రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ఐటీ రంగంలో ఇన్ఫోసిస్ ఒక మైలురాయి

మంత్రి గుడివాడ అమర్నాథ్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఇన్ఫోసిస్ ఐటీ రంగంలో ఆంధ్రప్రదేశ్ కు ఓ మైలురాయి కానుందని రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పేర్కొన్నారు. విశాఖ ఐటీ సెజ్ హిల్ నెంబర్ 2లో ఏర్పాటు చేసిన ఇన్ఫోసిస్ కార్యాలయాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ నెల 16న ప్రారంభించనున్న నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లను మంత్రి అమర్నాథ్, జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మలతో కలిసి గురువారం పరిశీలించారు. కార్యాలయం ప్రాంగణాన్ని ముందుగా ఆయన పరిశీలించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సందర్శించవలసిన విభాగాలను ఈ సందర్భంగా నిర్ణయించారు. ఇన్ఫోసిస్ ఉద్యోగులతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముఖాముఖి నిర్వహించే అవకాశం ఉన్నందున తగిన ఏర్పాట్లు చేయాలని ఇన్ఫోసిస్ అధికారులకు మంత్రి సూచించారు. అనంతరం ఇన్ఫోసిస్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత హైదరాబాద్ ఐటీ రంగంలో పెద్ద ఎత్తున అభివృద్ధి సాధించిందని, దానికి ధీటుగా విశాఖ నగరాన్ని కూడా ఈ రంగంలో ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భావించారని చెప్పారు. ప్రముఖ ఐటీ పరిశ్రమలు విశాఖకు వస్తేనే ఇది సాధ్యమవుతుందని ఆయన భావించి ఈ దిశగా చర్యలు తీసుకున్నారని అమర్నాథ్ వివరించారు. ఈ నేపథ్యంలోని ఇన్ఫోసిస్ సంస్థ విశాఖలో తన కార్యకలాపాలను ప్రారంభించేందుకు గత సెప్టెంబర్ లోనే అంగీకరించిందని చెప్పారు. మొదటి విడతగా వెయ్యి మంది ఉద్యోగులతో తమ కార్యకలాపాలను ప్రారంభిస్తామని ఇన్ఫోసిస్ యాజమాన్యం ప్రకటించటం విశాఖ ఐటీ రంగానికి శుభ పరిణామం అన్నారు. విశాఖ నగరాన్ని బీచ్ ఐటీ డెస్టినీగా తీర్చిదిద్దేందుకు ఇప్పటికే ప్రభుత్వం చొరవ తీసుకుందని, పలు కంపెనీలు విశాఖలో అడుగుపెట్టాయని చెప్పారు. ఇన్ఫోసిస్ సంస్థ 3,000 మందికి ఉద్యోగాలు ఇచ్చే దిశగా పయనించాలని మంత్రి అమర్నాథ్ ఆకాంక్షించారు.

అనంతరం హిల్ నెం.2లో జరుగుతున్న హెలిప్యాడ్ ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు. సంబంధిత ఏర్పాట్లలో తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమాల్లో మాజీ మంత్రి అవంతి శ్రీనివాసరావు, కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున, జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ, ఇన్ఫోసిస్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలకు మారుపేరు జగన్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: అసత్య ప్రచారానికి మారుపేరు జగన్ రెడ్డి నిరంకుశ నియంతృత్వ అసమర్థ నిర్ణయాలను రాష్ట్రానికి మేలు చేకూరే మంచి పనులేనని అసత్య ప్రచారం చేసే వాడే జగన్ రెడ్డిని ఇటువంటి వ్యక్తిని నమ్మి ఓటు వేసిన ప్రజలు ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ తీవ్రంగా నష్టపోయిందని ఇప్పుడిప్పుడే ప్రజలు గుర్తించి తగిని బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు వైసీపీ ప్రభుత్వంపై ఘాటుగా విమర్శలు చేశారు. 84వ వార్డులో నెయ్యిల వీధిలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎవరు ఎత్తుకెళ్తే 16 నెలలు జైల్లో ఉన్నారో జగన్ ఆలోచించుకోవాలని, చంద్రబాబును అరెస్టు చేసింది జగన్ చెప్పినట్టల్లా ఆడే సిఐడి అధికారులని, నాడు జగన్ ని అరెస్టు చేసింది సిబిఐ ఈడి అధికారులు జగన్ రెడ్డి అధీనంలో ఉన్న అధికారులు చంద్రబాబుని అరెస్టు చేసిన విషయం తనకు తెలియదని ఆయన మానసిక రుగ్మతకు సైకో ఇజానికి నిదర్శనమని నాగ జగదీష్ అన్నారు. ఇప్పటికైనా జగన్ రెడ్డికి దమ్ము ధైర్యం ఉంటే మరియు మిత్రపక్షాల మీద ప్రజాతంత్ర వాదుల మీద పెట్టిన అక్రమ కేసులను రద్దుచేసి హౌస్ అరెస్టులు నిర్బంధాలు అక్రమ కేసులు ప్రభావాన్ని పోలీసు యంత్రాంగాన్ని స్వేచ్ఛగా పనిచేసే విధంగా అవకాశం కల్పిస్తే తెలుగుదేశం జనసేన మిత్రపక్షాలు సత్తా ఏమిటో ప్రజాక్షేత్రంలో చూపిస్తామని నాగ జగదీష్ సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో రేబాక ఈశ్వర అప్పారావు, రేబాక లోవరాజు, ఆళ్ల రామచంద్రరావు, ధనాల విష్ణు చౌదరి బోడి వెంకటరావు, కుప్పిలి జగన్, పొలిమేర నాయుడు, మల్ల గణేష్, విల్లూరి రమణబాబు, బుద్ధ భువనేశ్వరరావు, సూరిశెట్టి, బల్లమ్మ పెంటకోట శివరాం, పెంటకోట వరప్రసాద్ , చింతపల్లి కృష్ణ పూడి త్రినాధ, సూరిశెట్టి నూక శివ అప్పారావు, ఎర్రంశెట్టి వెంకట్, కాయల ప్రసన్నలక్ష్మి, బీశెట్టి హేమ, కూరాకుల భారతి, సారిపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కీళ్లవాతంకు ఇమ్యూనిటీ లోపాలే కారణం

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: ప్రపంచ ఆర్థరైటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సత్యదేవ హాస్పిటల్ అధినేత, కన్సల్టెంట్ రుమటాలజిస్ట్, వైఎస్ఆర్సిపి రాష్ట్ర వైద్య విభాగానికి ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొడ్డేడ లక్ష్మీనరసింహారావు, హాస్పిటల్ వైద్య సిబ్బందితో ఆర్థరైటిస్‌పైన అవగాహన ర్యాలీని నిర్వహించారు. హాస్పిటల్ నుంచి మెయిన్ రోడ్ వరకు ర్యాలీ నిర్వహించి, ప్రజలకు ఇమ్యూనిటీ, అంటే వ్యాధి నిరోధక శక్తి లోపాల వల్ల వచ్చే జబ్బులు, రోజురోజుకీ సంఖ్య పెరుగుతుందని, ప్రజలకు అటువంటి కీళ్లవాత సమస్యలు ఎవరికి చూపించుకోవాలా అన్నది పూర్తి అవగాహన లేదని, తెలుసుకున్న కొందరు మాత్రమే రుమటాలజిస్టను, సంప్రదించ గలుగుతున్నారని మిగతా వారందరూ కూడా ఇతరేతర డాక్టర్ల ,దగ్గర నొప్పులు మందులు వాడటం వలన తెలిసి తెలియక, కీలవాతంలోని మందులు వలన, జబ్బు వలన సైడ్ ఎఫెక్టులకు గురై , సకాలంలో వైద్యం అందక , ప్రజలు ఇబ్బందులకు పడుతున్నారని, వ్యాధి పెరగడం వల్ల వికలాంగులుగా అయిపోతున్నారని డాక్టర్ లక్ష్మీనరసింహారావు తెలిపారు. సత్యదేవ హాస్పిటల్ స్థాపించి ఐదేళ్లు అయినప్పటికీ ఇంకా విస్తృత స్థాయిలో రుమటాలజిస్ట్ పైన అవగాహన ప్రజలలోకి ఇంకా అధిక శాతంలో వెళ్లలేదని, ప్రజలు జబ్బును సకాలంలో గుర్తించుకోలేక , ఎన్నో ఇతరేతర సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని ,ఊపిరితిత్తుల సమస్యలు, కిడ్నీలు సమస్యలు, కళ్ల సమస్యలు, మెదడు వాపు సమస్యలు , జీర్ణ రసాయన గ్రంథం సంబంధించినవి , జీర్ణ వ్యవస్థకు సంబంధించిన సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓవర్సీస్ కంపెనీ మెడికల్ రిప్రజెంటేటివ్ లు అజయ్ కుమార్ , శ్రీనివాస్, బొడ్డేడ కిరణ్, చావల ఉషా కిరణ్ , చావల కళ్యాణ్ ,హుస్సేన్ రఫీ ,జూరెడ్డి పృథ్వీరామ్, ముత్యాల దేవి, డాక్టర్ శ్రీ అలేఖ్య, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ లావణ్య, డాక్టర్ వసంత్ కుమార్ ఆళ్ళ , డాక్టర్ సురేష్ కుమార్ సుంద్రు , ఫార్మసిస్టులు, నర్సులు, తదితరులు పాల్గొన్నారు.

హృదయ ఆరోగ్యం కోసం దినచర్యలో ముఖ్యమైన చిట్కాలు

- కార్డియాలజిస్ట్ డాక్టర్ జి.రవి కుమార్

విశాలాంధ్ర - విశాఖపట్నం: ప్రపంచంతో పోలిస్తే భారతదేశంలో హృద్రోగుల సంఖ్య వేగంగా పెరుగుతుండటం తీవ్రమైన విషయమని, ఈ విషయంలో వైద్యులు, ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మారుతున్న జీవనశైలిలో ఇప్పటికీ గుండె సంరక్షణను విస్మరిస్తున్నారని - కార్డియాలజిస్ట్ డాక్టర్ జి.రవి కుమార్ అన్నారు. దిన చర్యలో కొన్ని ముఖ్యమైన చిట్కాలను చేర్చడం చాలా ముఖ్యం అని, తద్వారా భవిష్యత్తులో సమస్యలను నివారించవచ్చు నన్నారు. ఆహారపు అలవాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి రోజు భోజనంలో ఆరోగ్యకరమైన పోషకాలు అధికంగా ఉండే తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలను చేర్చాలన్నారు. తక్కువ కొలెస్ట్రాల్ ఎండిన బీన్స్, బఠానీలు, టోఫు, చేపలు, చికెన్ లీన్ మీట్ వంటి సంతృప్త కొవ్వు పదార్థాలను రోజువారీ ఆహారంలో భాగంగా చేసుకోవాలన్నారు. బరువును అదుపులో ఉంచుకోవాలని, ఇందుకోసం రోజూ వాకింగ్‌తో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలన్నారు. ఇలా చేయడం వల్ల గుండె దృఢంగా ఆరోగ్యంగా మారుతుందని, ధూమపానం మానేయలని, మద్యపానం తగ్గించాలన్నారు. మంచి గుండె ఆరోగ్యం కోసం తగినంత నిద్ర ఉండాలన్నారు. కుటుంబంలో ఎవరైనా ఇప్పటికే గుండె జబ్బుతో బాధపడుతుంటే, గమనించి ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కుటుంబ నేపథ్యం, ప్రమాదం గురించి తెలుసుకోవాలని, శ్వాస తీసుకో వడంలో ఇబ్బంది, ఛాతీ నొప్పి, అసాధారణ గుండెచప్పుడు, తలతిరగడం వంటివి ఉంటే వెంటనే కార్డియాలజిస్ట్‌ని సంప్రదించాలని కార్డియాలజిస్ట్ డాక్టర్ జి రవి కుమార్ తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపీల వైద్యం అవసరం

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: గ్రామీణ ప్రాంతాల్లో ఆర్.ఎం.పిల ప్రాథమిక వైద్యం ఎంతైనా అవసరమని జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ పేర్కొన్నారు. గురువారం ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఏజెన్సీ ప్రాంతంలో నిరుపేదలకు ప్రాథమిక చికిత్స ఎంతో అవసరమని, ప్రభుత్వం వైద్య సేవలు ఉన్నా గ్రామాల్లో, గ్రామీణ వైద్యం అవసరమేనని ఆయన తెలియజేశారు. ఎంతోమంది పేదలు, మారుమూల గ్రామాల్లో వైద్య సేవలకు అందుబాటులో లేరన్నారు. గ్రామీణ వైద్యులకు జనసేన పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కనుగుల శ్రీనివాస్ రెడ్డి, బాగుల ప్రమీల, మోహన్ రెడ్డి, గంగాధర్, నాగేంద్ర, పోషిరెడ్డి మణికంత, అంజనరావు, సమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

న్యాయస్థానాల ఆదేశాలను ధిక్కరిస్తున్న జగన్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తనపై తప్పుడు కేసులు పెట్టినప్పటికీ.. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు న్యాయస్థానాలపై గౌరవంతో న్యాయపోరాటం చేస్తున్నారన్నారని.. తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు.

కానీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రం న్యాయస్థానాల ఆదేశాలను దిక్కరిస్తున్నారని ఆరోపించారు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ.. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 2015 అని పేర్కొన్నారు. కేంద్ర మాజీ మంత్రి , తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్ గజపతిరాజును విజయనగరంలో గురువారం ఉదయం ఆయన నివాసంలో బి.వి.రామ్ కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కొనసాగుతున్న పరిణామాలకు అద్దం పట్టే విధంగా ఉన్న పోస్టర్‌ను అశోక్ గజపతిరాజు చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటు కమిటీ కార్యదర్శి బోడెపూడి దొరబాబు, డి.పరమేశ్వరరావు, డి.వి.రమణ, వి.శ్రీనివాస్, జె.రమణ తదితరులు పాల్గొన్నారు.

పట్టాలు ఉన్నా సర్వే నెంబర్లు కనిపించని వైనం

విశాలాంధ్ర - హుకుంపేట: మండల కేంద్రంలో గల కొట్నాపల్లి పంచాయతీ సాలెపుగొంది గ్రామంలో భూమి పట్టాలు ఉండి సర్వే నంబర్లు ఆన్లైన్‌లో కన్పించడం లేదని గురువారం స్థానిక తహశీల్దార్ రాజ్యలక్ష్మికి ఫిర్యాదు చేసామని ఎంపీటీసీ సంబే బాలకృష్ణ తెలిపారు. వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ భూమి ఉండి కూడా సర్వే నెంబర్లు కనిపించకపోవడంతో రైతులు తీవ్రంగా ఆందోళనకు గురి అవుతున్నామన్నారు. రైతు భరోసా, పంటల భీమా వంటి వివిధ ప్రభుత్వ పథకాలు పొందలేక పోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎస్టీ సెల్ అధికారి ప్రతినిధి పట్టిబోయిని శంకర్ నాయుడు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

అవకాశం ఇస్తే అరకు అభ్యర్థిగా పోటీ చేస్తా

విశాలాంధ్ర - హుకుంపేట: వైసీపీ అధిష్టానం ఆదేశిస్తే అరకు వైసిపి అభ్యర్థిగా పోటీకి సిద్ధంగా ఉన్నానని నైని సత్తిబాబు తెలిపారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ హుకుంపేట మండల సీనియర్ నాయకులుగా గుర్తింపు పొంది ఉమ్మడి విశాఖ జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా పార్టీ సేవలందిస్తూ వైసిపి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ రాజకీయ ప్రముఖులతో సంబంధాలు కలిగి గ్రామస్థాయి నుండి నియోజకవర్గ పరిధి సమ స్యలపై అవగాహన కలిగి ప్రజల్లో తనదైన శైలిలో మంచి పేరు తెచ్చుకున్న వ్యక్తిగా అందరితో పరిచ యాలు కలిగి గతంలో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో తన భార్యను బాకురు ఎంపీటీసీగా గెలిపించానని అన్నారు. వైసిపి అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాబోయే ఎన్నికల లో అరకు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే తప్పక పోటీ చేస్తానని చెప్పారు. దీని వల్ల ప్రజలను మరింతంగా చేరువై సేవ చేసుకునే భాగ్యం కలుగుతుందని పేర్కొన్నారు.

అందుబాటులోకి నూతన ఎఫ్ఈ సాంసంగ్ సిరీస్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: భారతదేశంలో అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ కంపెనీ సాంసంగ్ గెలాక్సీ పర్యావరణ వ్యవస్థకు తాజా ఎఫ్ ఈ సిరీస్ చేరికలను ఈ రోజు ప్రకటించింది. ఐతిహాసిక గెలాక్సీ ఎస్ 23 ఎఫ్ ఈ మాత్రమే కాకుండా, గెలాక్సీ ట్యాబ్ ఎస్ 9 ఎఫ్ ఈ, గాలక్సీ ట్యాబ్ ఎస్ 9 ఎఫ్ ఈ ప్లస్, గెలాక్సీ బడ్స్ ఎఫ్ ఈ తమ వినియోగదారులకు ప్రీమియం అనుభవాన్ని అందించడానికి ఎఫ్ఈ పర్యావరణ వ్యవస్థలో చేరాయి. తమ దిగ్గజ మన్నికైన డిజైన్‌లు, ఆధునిక పనితీరు, లీనమయ్యే వీక్షణ అనుభవం, ఆడియో సామర్థ్యాలకు ప్రసిద్ధి చెందిన ఇవి ఇప్పటికీ యువ తరానికి అత్యంత అద్భుతమైన ఎఫ్ ఈ డివైజ్‌లు అని సాంసంగ్ ప్రతినిధి చెప్పారు.